# ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూధన్‌కు అభినందనలు

**- స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్లకు కృతజ్ఞతలు**

**వెల్దుర్తి, మార్చి16, ప్రభాతవార్త**
స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న అన్నారు. స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఆయన గురువారం వైకాపా నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా భారీఓట్లతో గెలుపొందిన బిసి నాయకులు డాక్టర్. మధుసూధన్‌కు అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని విపత్తులు వచ్చిన, విపక్షాలు అడుగడుగున అడ్డుపడుతున్నా సంక్షేమపథ కాలు అన్నివర్గాల ప్రజలకు చెప్పిన మాట ప్రకారం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో రాబోవు ఎన్నికల్లో వైకాపాను భారీ మెజార్టీ మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అడుగుజాడల్లో నడచి గెలిపించేందుకు అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ వెంకటనాయుడు, పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్. ఆరిఫ్, వైకాపా నాయకులు రాజు, డేవిడ్, క్రిష్ణాపురం యల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.35.38లక్షల ఆదాయం

**బనగానపల్లెరూరల్, మార్చి16, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి పి.హరిచంద్రారెడ్డి మరియు నందివర్గం పోలీసుల సమక్షంలో కోవెలకుంట్లకు చెందిన శ్రీ సత్యనారాయణ సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపును నిర్వహించారు. నాలుగు నెలల కాలానికి హుండీ ద్వారా రూ.35,38,695ల ఆదాయం లభించినట్లు ఈవో రామానుజన్ తెలియజేశారు.

# ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ వార్షిక పరీక్షలు

**బేతంచెర్ల, మార్చి16, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండలంలోని వివిధ కళాశాలలో చదువుతున్న 347మంది ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఏపీ మోడల్ స్కూల్ నందు 192 మంది, పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల నందు 155మంది విద్యార్థులు మొత్తంగా 347 మందిపరీక్షలకు హాజరుకావాల్సి ఉంది. ఇందులో మోడల్ స్కూల్ నందు 192మందికిగాను 180మంది, పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాలలో 155మందికి గాను 139మంది హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు షమీలా, తిరుపతయ్యలు తెలిపారు. పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఎస్ఐ శివశంకర్ నాయక్ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

# పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

**బేతంచెర్ల, మార్చి16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామ పాల సొసైటీ ఉత్పత్తిదారులకు రూ.84,223ల బోనస్‌ను పంపిణీ చేసినట్లు విజయడైరీ కర్నూలు మిల్క్ యూనియన్ డిప్యూటీ డైరెక్టర్ ఏ.వి.కె.రాజేష్ తెలిపారు. గురువారం గోర్లగుట్ట సొసైటీ అధ్యక్షులు కె.నాగబ్రహ్మంఆచారి అధ్యక్షతన బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామంలోని 32మంది పాల ఉత్పత్తిదారులకు రూ.84,223ల మొత్తాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. బనగానపల్లె విజయడైరీ మేనేజర్ మధుసూదన్‌బాబు, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం అజరామం

**వెలుగోడు, ఫిబ్రవరి16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసాధనకు అమరజీవి పొట్టిశ్రీరాములు ఆమరణ దీక్షను చేపట్టి ప్రాణం త్యాగం చేయడం తెలుగుప్రజల మనస్సుల్లో అజరామంగా నిలుస్తోందని ఎంపిపి లాలం రమేష్ తెలిపారు. వెలుగోడు పట్టణంలో అమరజీవి పొట్టిశ్రీరాములు 122వ జయంతి వేడుకలు ఆర్యవైశ్యుల ఆధ్వరంలో ఘనంగా జరిగాయి. పొట్టిశ్రీరాములు సెంటర్‌లోని అమరజీవి విగ్రహనికి ఎంపిపి, పట్టణ ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ అమరజీవి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి సమాజసేవకు పాటువడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు తాళ్లూరి నాగరాజు, తాళ్లూరి రవిప్రసాద్, బలుసు రాము, శ్రీరామ్ నాగేశ్వరరావు, మాధవవరం కుమార్, ఆదవేణి చంద్రమోహన్, శ్రీనివాసుల, ప్రవీణ్, చరణ్, లక్ష్మినారాయణ, బాలు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ మెంబర్ల నియామకం

**బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:** బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు సభ్యులుగా ముగ్గురు నియామకం గురువారం జరిగింది. సీనియర్ న్యాయవాదులు ఎం.రఘురామిరెడ్డి మరియు వి. ప్రకాష్‌రెడ్డి, సామాజికసేవ కోటాలో బనగానపల్లెకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు దమ్మాల వెంకటసుబ్బయ్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ నియమించింది. ఈ మేరకు ఆ విభాగం నుండి బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఉత్తర్వులు కూడా అందాయి. కాగా న్యాయసేవాధికార సంస్థ నందు చైర్మన్‌గా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఉంటారని బార్ కౌన్సిల్ అధ్యక్షులు టి.ఆర్.జగన్నాథరెడ్డి తెలిపారు. సభ్యులుగా ఇద్దరు న్యాయవాదులు, ఒక సోషల్ వర్కర్‌ను ప్రస్తుతం నియమించారు. న్యాయస్థానం నిర్వహించే మెగా లోక్‌అదాలత్ నిర్వహణలో కమిటీ సభ్యులుగా వారు సేవలను అందించనున్నట్లు జగన్నాథరెడ్డి తెలియజేశారు.

# ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

**బనగానపల్లెరూరల్, మార్చి16, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర అవతరణ కొరకు అసువులుబాసిన రాష్ట్రపిత అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను గురువారం బనగానపల్లె పట్టణంలో అత్యంత వైభవంగా ఆర్యవైశ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శివచంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు హాజరై పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన మన రాష్ట్ర అవతరణకు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య, శ్రీరామ సుబ్రహ్మణ్యం, సుబ్బ సత్యనారాయణ, సత్యమయ్య, డి.వెంకటసుబ్బయ్య, నూకల విజయ్‌కుమార్, గుండా శ్రీనివాసులు, గుండా రవికుమార్, రామకృష్ణ, మధుసూదన్, బచ్చు శరత్‌చంద్ర, కాసుల జంగంశెట్టి, బండారు లలిత తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో పోట్టి శ్రీరాముల 122వ జయంతి వేడుకలు

**గోనెగండ్ల మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం పొట్టి శ్రీరాములు 122 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్‌రాజ్ మాట్లాడుతూ 1901 మార్చి 16 ఆయన జన్మించారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో పోట్టి శ్రీరాములు అమరుడుని 1952లో 58రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రరాష్ట్ర అవతరణకోసం ప్రాణాలు అర్పించారు త్యాగమూర్తి అని అన్నారు. ఆయన ఆశయాలు అందరికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాగేశ్వరరావు, ఖాజన్న, నాగేంద్ర ప్రసాద్, భాను, భారతి విద్యార్థులు పాల్గోన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఈఓఆర్‌డీ కాలిక్‌బాషా పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. పీఎం జేఏవై ఇకేవైసీ పూర్తి చేయాలని, ఎస్డఈజీ సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, గ్రామాలు శుభ్రపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గని గ్రామ సచివాలయాన్ని గురువారంనాడు ఎంపీడీఓ సందర్శించి సిబ్బంది బయోమెట్రిక్ తప్పక వేయాలని, సచివాలయ సిబ్బంది అందరూ తప్పకుండా అటెండెన్స్ వందశాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. గని గ్రామం ఎస్‌డీజీఈ కేవైసీలో చాలా పెండింగ్‌లో ఉందని, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తొలకరి వర్షం పలకరించింది.. పుడిమి తల్లి పులకరించింది



**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా పలుచోట్ల గురువారంనాడు సాయంత్రం నుంచి గాలి, వడగండ్లు, ఉరుము, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. గడివేములలో దాదాపుగా గంటసేపు వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా 33/11 కేవీలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వేసవి తాపం, ఉక్కపోతతో అల్లాడుతున్న జనం తొలకరి వానతో కాస్త ఉపశమనం పొందారు.

# "అన్నదాతను నిండా ముంచిన అగ్ని ప్రమాదం .."

**- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అరటి పంట దగ్ధం ..**

**మధనంతపురం(కొలిమిగుండ్ల), మార్చి 16, ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను అగ్ని ప్రమాదం నిలువునా ముంచేసింది. విద్యుత్ షార్టట సర్క్యూట్ కారణంగా అరటి పంట దగ్ధం కావడంతో అన్నదాత లబోదిబో మంటున్నాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని మధనంతపురం గ్రామానికి చెందిన రైతు నంద్యాల గంగయ్య సాగు చేసిన అరటి పంట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి, చేతి కందిన అరటి దిగుబడి కాలిపోయింది. సుమారు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. మంటలు అదుపు చేయడానికి రైతులు ప్రయత్నించినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయినట్లు బాధిత రైతు వాపోయాడు.

# 'రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసిన ఏడిఎ'

**కొలిమిగుండ్ల, మార్చి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని రైతు భరోసా కే ంద్రాన్ని వ్యవసాయ శాఖ ఏడిఎ కృష్ణమోహన్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలోని ఎరువుల నిల్వలు, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రం రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ హబ్ ఏఓ రాజేంద్ర, కొలిమిగుండ్ల ఏఓ పవన్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వనిత, సుబ్రమణ్యం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 'గొర్విమానుపల్లె గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి'

**కొలిమిగుండ్ల, మార్చి 16, ప్రభాతవార్త :**
గొర్విమానుపల్లె గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన కర్తవ్యమని ఆగ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నాయకులు బివి.జగన్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన రహదారిఐ సిసి రోడ్డు, తాగునీటి పైప్‌లైన్ పనులు, డ్రైనేజీ మరమ్మత్తులు తదితర పనులను ప్రారంభించారు. సుమారు రూ.35లక్షల నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో అల్ట్రాటెక్ వారి ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ రామాంజనేయులు, బివి.జగన్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుంకప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**నందవరం, మార్చి 16, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను మండల కేంద్రమైన నందవరం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో గురువారం డిప్యూటి తహాశీల్దార్ రఘువీరా అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర ్బంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ బోధించిన సత్యం, అహింస, అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహానీయుడని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టె ంటు జనార్ధన్‌స్వామి ఆర్ఐ జెర్మియా, విఆర్ఓ తిప్పన్న, రాఘవేంద్ర, సర్వర్ బాషా, మల్లిఖార్జున గౌడ్, కిశోర్‌కుమార్, చాంద్‌బాష, విఏఓ భాస్కర్, అనిల్, కోదండ శాంతమ ్మ తదితరులు పాల్గొన్నారు.

# శపక్‌థక్ర బ్రోచర్ విడుదల

**నందికొట్కూరు, మార్చి 16, ప్రభాతవార్త:** ఈ నెల 18 నుండి 19 తేదీలలో పట్టణంలోని శ్రీనవనంది హైస్కూల్ నందు జి.శ్రీనువాసులు ఆధ్వర్యంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ 33వ సీనియర్ విభాగంలో పురుషులు మరియు స్త్రీల శపక్ థక్ర చాంపియన్ షిప్ బ్రోచర్‌ను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా శపక్ థక్ర అసోసియేషన్ టోర్నమెంట్ కమిటీ చైర్మన్ బి.శ్రీధర్ విడుదల చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు హామీద్‌మ్యి, కాటెపోగు చిన్నరాజు, వైకాపా నాయకులు వి.ఆర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలకు వార్షిక బడ్జెట్‌లో రూ.10,812 కోట్లు

**నందికొట్కూరు, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన కులాలకు అణగారిన వర్గాలకు మరి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు మేలు జరిగేలా 2023-24వ వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ రూ.10,812 కోట్లు నిధులు ప్రభుత్వం కేటాయించడం చాల సంతోషకరమని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్‌రాజ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీలకు ఉన్నత పదవులు ఉంచి సమచిత స్థానం కల్పించారని, నిధులు ఇవ్వడం వలన ఉపాధి కల్పనగా నిరుద్యోఉలకు అసరాగా ఉఉంటుందని, విద్యా వ్యవస్థకు మరియు వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. వెనుబడిన వర్గాలకు జగన్ ప్రభుత్వం అండగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమని ఆయన తెలిపారు.

# పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే రాష్ట్రం ఏర్పాటు

**నంద్యాల హాస్పటల్, మార్చి 16, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా జిల్లావిద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ, డిప్యూటి డిఇఓలు మహాబూబ్‌బేగ్, క్రిష్టఫర్, కార్యాలయ ఎడి గోపాల్‌ల అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగఫలితమే ఈరాష్ట్రం ఏర్పడిందని ఆయన జీవనశైలిని భవిష్యత్తు పౌరులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అమరజీవి పొట్టి శ్రీరాములు విలువలు పాఠశాలల్లో ఆయన యొక్క జీవశైలీ, నైతిక విలువల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాముల ఆశయాలను, ఆదర్శాలను నేటి యువత పాటించాలని కోరారు. సమావేశంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు

**- జీఓనం.27 విడుదల**

**నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 4534 మంది 1998 డిఎస్సీ అభ్యర్థులు క్వాలిఫైగా ఉన్నారని వీరందరికి కాంట్రాక్టు పద్ధతిలో ఉగాది కానుకగా ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జీఓనం.27 జారీచేయడం హార్షదాయకమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత ్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కన్వీనర్ ఎం భాస్కర్, శ్రీనివాసులు, రవికుమార్ పిచ్చిరెడ్డిలు తెలిపారు. గురువారం సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడారు. ముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి చేసిన కృషి ఎంతో గొప్పదని వారు పేర్కొన్నారు. ఉగాది నాటికి వీరికి మినిమం టైం స్కేల్ పద్ధ తిలో కౌన్సిలింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం కమిషనర్ అయా జిల్లాల విద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు జారీచేశారు. 25 సంవత ్సరాలుగా ఎదురుచుస్తున్న వీరికి ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు ఇవ్వడం ఎంతో ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గద్దెరాళ్లలో వైద్య శిబిరం

**దేవనకొండ, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గద్దెరాళ్ల గ్రామంలో దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో జాతర సందర్భంగా గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు హనుమంతమ్మ, ఉమాభాయిలు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు రోగాల బారిన పడకుండ అప్రమత్తంగా ఉండడంతో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు గంగాధర్, ఏఎన్ఎం శివమ్మ, ఆశావర్కర్లు అరుణ, వీణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో బండిమెట్ట సంతమార్కెట్ వేలం

**పగిడ్యాల, మార్చి 16, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల పరిధిలోని నెహ్రూనగర్‌లో 2023-2024 అర్థికసంవత్సరానికి గాను బండిమెట్ట, సంతమార్కెట్ వేలం పాటలు గ్రామ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి అధ్యక్షతన మండల విస్తరణాధికారి పుల్లయ్య నిర్వహించారు. ఈవేలం పాటలో అరుగురు డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొన్నారు. అదేగ్రామానికి చెందిన లక్ష్మినారాయణ అందరికంటే ఎక్కువ వేలంపాటపాడి రూ. 83200లుకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న యాదవ్, మల్లికార్జున సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి మేరీ అన్నారు. గురువారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను యం.పి.డి.ఓ. తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని, తీర్మానించిన కొలతల మేరకు పనులు చేస్తే రోజుకు రూ.257లు వేతనం లభిస్తుందన్నారు. కూలీల హాజరు శాతం పెంచాలన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడం వలన తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్, ఈసి శ్రీనువాసులు, టి.ఏ.ఓబులమ్మ, బి.ఎఫ్.టి.లింగస్వామి, ఫీల్డు అసిస్టెంట్ ఎల్లనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల గుర్తింపు కోసం పోరాడి మహనీయుడు పొట్టి శ్రీరాములు

**ఆలూరు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆంధ్రుల గుర్తింపు కోసం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసుకున్న త్యాగమూర్తి, మహ నీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని ఆ మహోన్నత వ్యక్తి త్యాగం, రగిలించిన స్ఫూర్తితోనే ఆనాడు అనేక చోట్ల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు ఊపందుకున్నాయని తెలిపారు. దీంతో మొదటి రాష్ట్రాల పునర్విభజన కమీషన్ ఏర్పాటుకు దారితీసిందని దాని ఫలితంగా ఎన్నో కొత్త భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆయన చేసిన సేవలను, పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే అధికారి నాయక్, ఆర్ఐ బసన్నగౌడ్, సర్వేయర్ ఈశ్వర్ ప్రసాద్, విఆర్ఓ రవి, జూనియర్ అసిస్టెంట్ డిపి నవాజ్ బేగం, శేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ రామ్మూర్తి, రిటైర్డ్ హెచ్ఎం వీరస్వామిలు బహుమతులు అందించారు.

# సమయపాలన పాటించకుంటే వేతనంలో కోత

**హాలహర్వి, మార్చి 16, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటరీలు సమయపాలన పాటించాలని నిర్దిష్ట వేళకు విధులకు హాజరు కాకపోతే వేతనాల్లో కోత విధిస్తామని ఎంపిడిఓ ఆంటోని అన్నారు. గురువారం మండల కేంద్రమైన హాలహర్విలో సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ పని చేయదనే సాకుతో విధులకు గైర్హాజరవుతున్నారన్నారు. విధుల పట్ల నిర్లక్ష ్యం చేసే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాలంటరీలు కూడా సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వైఎస్సార్ రైతుభరోసా, జగనన్న చేయూత, చేదోడు తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం సచివాలయంలో సమస్యలను అడిగి తెలుసుకుని రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాసులు, విఆర్ఓ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఈరన్న, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు.

# పన్నులను సకాలంలో చెల్లించాలి

**ప్యాపిలి మార్చి16(ప్రభాతవార్త):** పంచాయితీ పరిధిలోని కోళాయి, ఇంటిపన్నులను సకాలంలో చెల్లించాలని ఈవోఆర్డీ బాలక్రిష్ణ, ఈవో శివకుమార్‌గౌడు, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డిలు కోరారు. స్టానిక కార్యాలయంలో గురువారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి సంబంధించి పన్నులను ఈ నెల 31లోపు చెల్లించాలని సూచించారు. పన్నులు బకాయిలు అధికంగా ఉన్నాయని, పన్నులను చెల్లించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నులు బకాయిలలను చెల్లించి పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.

# పంట నమోదు తప్పుల సవరణకు చివరి అవకాశం

**- ఏఓ పవన్‌కుమార్**

**తుగ్గలి, మార్చి 16, ప్రభాతవార్త :** రబీసీజన్‌లో 2022-23లో నమోదు చేసిన పంట నమోదు తప్పుల సవరణకు చివరి అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని రాంకొండ గ్రామ రైతుభరోసా కేంద్రం నందు రబీలో పంట నమోదు చేసిన రైతుల జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో రైతుల సామాజిక తనిఖీ కొరకు పెట్టడం జరిగిందని తెలిపారు. కావున రబీలో పంట నమోదు చేసిన వివరాలలో ఏవైన అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా విఏఏ, విహెచ్ఏ, విఎస్ఏలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏ రవికుమార్, చాణిక్య, క్రాంతికుమార్, వాలంటరీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**పత్తికొండ, మార్చి 16, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హోసూరు-2 ఎంపిటిసి నెట్టేకల్, జూటూరు సర్పంచ్ ఎ ప్రభాకర్‌రెడ్డి, పెండ్లిమాన్ తాండ సర్పంచ్ బి లక్ష్మినాయక్, వైసిపి నాయకులు కారం నాగరాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్తులకు శుద్ధజలం అందించడమే లక్ష్యం

**- సర్పంచ్ మోహన్‌రాజ్**

**ఆలూరు రూరల్, మార్చి 16, ప్రభాతవార్త**
గ్రామస్తులకు శుద్ధజలం అందించడమే తన లక్ష్యమని మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్‌రాజ్ అన్నారు. గురువారం మొలగవల్లి గ్రామానికి సురక్షిత శుద్ధ నీటి పథకం కింద రెన్యూపవర్ ప్రై.లి కంపెనీ వారు మొలగవల్లి గ్రామానికి దాదాపు రూ.3లక్షల పైచిలుకు విలువ చేసే మెటీరియల్‌ను జారీ చేయడం జరిగింది. అందుకు గాను సర్పంచ్ మోహన్‌రాజ్ గ్రామానికి కూడా పరిశుద్ధమైన నీరు అందించాలని వెంటనే స్థలం మరియు వాటికి సరిపడా షెడ్‌ను తయారు చేయిస్తున్నారు. అతి త్వరలోనే వాటర్ ప్యూర్ ప్లాంట్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. మన గ్రామస్తుల కలలు నెరవేరుస్తున్న సర్పంచ్ మోహన్‌రాజ్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పొట్టి శ్రీరామలుకు ఘన నివాళీలు

**నందికొట్కూరు, మార్చి 16, ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం జీవితం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములుకు బిజెవైయం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి సురేష్, ఉపాధ్యాక్షులు మోహన్, అశ్వినీకుమార్ మాట్లాడుతు మనం మద్రాసు ప్రావిన్స్‌లో ఉన్న సమయంలో ఏదైనా పని మీద ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే అక్కడ మాతృబాషలో మాట్లాడే వారని దీంతో మన తెలుగువారు ఇబ్బందులు పడడం గమనించి పొట్టి శ్రీరాములు మనకు తెలుగు మాతృబాష ఉండాలని కొరుకొని అనేక పోరాటాలు చేసి నిరాహార దీక్ష ద్వార సాధించిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్వాల బాలయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పన్నులు సకాలంలో చెల్లించాలి

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద, మార్చి 16, ప్రభాతవార్త :** పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఇంటి, నీటి, దుకాణాలు తదితర పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించాలన్నారు. గ్రామంలో 60శాతం మాత్రమే పన్నులు చెల్లించారని మిగతా 40శాతం ప్రజలు త్వరితగతిన పన్నులు చెల్లించి పంచాయతీకి తోడ్పాటునందించాలన్నారు. మార్చి ఆఖరి లోపు పన్నులు చెల్లిస్తే ఎటువంటి అదనపు చార్జీలు ఉండవని అదే ఏప్రిల్ నెలలో చెల్లిస్తే అదనపు చార్జీలు పడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాదిలింగేశ్వర స్వామిని దర్శించుకున్న వైకుంఠం దంపతులు

**ఆలూరు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీ గాదిలింగేశ్వర స్వామిని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతిలు దర్శించుకున్నారు. గాదిలింగేశ్వర స్వామి యొక్క నెల పూజ ఆహ్వానం మేరకు శ్రీ గాదిలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వైకుంఠం దంపతులు తెలిపారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గోవిందప్ప, గంగాధర్, నాగేంద్ర, ప్రకాష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# మారెమ్మ అవ్వ హుండీ లెక్కింపు

**దేవనకొండ, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామ పంచాయతీలోని గద్దెరాళ్ల గ్రామంలో మార్చి 14నుండి 16వ తేదీ వరకు శ్రీ మారెమ్మ అవ్వ జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీని గురువారం దేవాదాయ శాఖ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా హుండీ లెక్కింపు చేయగా రూ.14,66,667లు ఆదాయం వచ్చిందని తెలిపారు. గత జాతర కంటే ఈ సారి రూ.3,17,727లు ఆదాయం పెరిగినట్లు తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ సిబ్బంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఎంపిడిఓ గీతావాణి, ఎంఈఓ శివరాములు**

**ఆదోని రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఓ గీతావాణి, ఎంఈఓ శివరాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని జి హోసళ్లి, ఇస్వి గ్రామాల్లో ఎంపిపిఎస్ పాఠశాల, అంగన్‌వాడి సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గీతావాణి మాట్లాడుతూ వంట ఏజెన్సీ వారు విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాభోదన ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో బాలింతలు, చిన్నారులు, గర్భవతులకు మంచి పౌష్టికాహారం అందచేయాలన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది, వాలంటరీలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్క లబ్దిదారుడికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

**పగిడ్యాల, మార్చి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాలలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రషీద్ అధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలువేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా భాషా సంయుక్త అంధ్రరాష్ట్రం ఏర్పడటం జరిగిందన్నారు. అయన జయంతి సందర్భంగా అయన సేవనిరతిని యువతరానికి తెలియజేయవలసిన బాధ్యతతో పాటు విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనావుందనీ అమరిజీవి పొట్టి శ్రీరాములు అమరత్వాన్ని మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోధినాయక్, రమణారావు, అనురాథ, శైలకుమారి, రాగన్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీల సంక్షేమంలో ప్రథమస్థానం దిలీప్ రాజు

**జూపాడుబంగ్లా, మార్చి 16 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల అమలులో అగ్రగామిగా నిలిచిన రాష్ట ్రం దేశ వ్యాప్తంగా సంక్షేమాంధ్రప్రదేశ్‌గా ప్రశంసలు అందుకుంటుందని, ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో అత్యదిక నిధులు కేటాయించడంలో వైకాపా ప్రభుత్వం మొదటి స్థానంలో నిలిచిందని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ రాజు అన్నారు. జూపాడుబంగ్లాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-2024 వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ ఎస్టీలకు అత్యదికంగా నిధులు కేటాయించి వారి అభివ ృద్ధికి బాసటగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. విద్యా, వ్యవసాయ రంగాలకు ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. దళితులకు అండగా వైఎస్ఆర్‌సి ప్రభుత్వం ఉందన్నారు.

# అందరికి అమోదయోగ్యమైన రాష్ట్రం బడ్జెట్ : డాక్టరు రామిరెడ్డి



**కోవెలకుంట్ల, మార్చి 16, ప్రభాతవార్త :** అసెంబ్లీలో గురువారము అర్థిక మంత్రి బుగ్గనరాజేంద్రనాదరెడ్డి ప్రవేశపెట్టి బర్జెట్ అందరికీ అమోద యోగ్య ్యముగా ఉందని ఉమ్మడి కర్నూలు జిల్లా వైసిపి డాక్టర్ల సంఘం అద్యక్షులు డాక్టరు జి.రామిరెడ్డి అన్నారు. గురువారము అయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన అరంభము నుండి పేదవాడికి పెద్ద పీత వేసిందని చెప్పారు. ముఖ్యంగా అందరికీ సంక్షేమ పలాలు అందించడములో దేశానికే అదర్శగా నిలిచిందన్నారు. ముఖ్యంగా యువ నేత జనగన్న చేస్తున్న సంక్షేమ పలాలను ఇతర రాష్ట్రాలు చూసి వారి వద్ద కూడా ఇలాంటి పతకాలు ప్రవేశపెట్టాలని అద్యయనము చేస్తున్నాయని చెప్పారు. దేశంలో ఇంత వరకు ఎక్కడ ప్రవేశపెట్టి సచివాలయ వ్యవస్థను ఏర్పాట్లు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వం అనే విదానము తెచ్చిన ఘనత జగన్‌కు దక్కిందాన్నారు. ఈ సారి సభలో గురువారము ప్రవేశపెట్టి బర్జెట్ అని ్నంటికి సమపాల్లో కూర్చారని చెప్పారు. ముఖ్యంగా సంక్షేమానికే తిరిగి పెద్ద పీత మాది పేదల బర్జెట్ మరో మారు నిరూపించారని చెప్పారు. 2023-2024 అర్థిక సంత్సరానికి మొత్ ం రూ 2.79కోట్ల అంచనాలతో వార్శిక బర్జెట్ ప్రవేషపెట్టారని చెప్పారు. అందులో అర్థిక శాఖకు రూ 72.424కోట్లు కేటాయించారని అలాగే వైద్యఅరోగ్య శాఖకు రూ 15882కోట్లు వ్యవసాయ రంగానికి రూ 11589కోట్లు పశోసంవర్థాక శాఖకు రూ 1787కోట్లు, బిసి సంక్షేమానికి రూ 23509కోట్లు పర్యాటకశాఖకు రూ 685కోట్లు, జిఎడికి రూ 1418కోట్లు కేటాయించారని చెప్పారు. అలాగే హోంశాఖ అంటే పోలీసు శాఖకు రూ 8206కోట్లు ముఖ్యంగా పేదలకు గూడు వసతి కోసం జగనన్న శాశ్వత గృహాల కోసం రూ 6292కోట్లు, ఇక మా పార్టి మ్యాన్‌పెస్టోలో పొందు పరచి అదికారములోకి వచ్చిన వెంటనే ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాయాలకు రూ 3858కోట్లు, అలాగే రైతుల పంటలు పండించుకునేందుకు అవసరమైయే నీటి పారుదల రంగానికి రూ 11908కోట్లు అలాగే నిరుద్యోగులకు ఉపాది చూపే పరిశ్రమల రంగానికి రూ 2602కోటు ్మౌలిక వసతులు, పెట్టుబడులు రాబట్ట దానికి రూ 1295కోట్లు,కార్మిక శాఖ రూ 796కోట్లు, ఐటి శాఖకు రూ 215కోట్లు, న్యాయశాఖకు రూ 1058కోట్లు, అసెం బ్లీ,సెక్ర టేరియల్‌కు రూ 111కోట్లు, పట్టణాబివృద్దికి రూ 9381కోట్లు ,మైనార్టిసంక్షేమానికి రూ 2240కోట్లు, సివిల సేప్లైశాకు రూ 3725కోట్లు్ , జిఎడికి రూ 1148కోట్లు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ 167కోట్లు,ప్రణాళిక రంగానికి రూ 809కోట్లు,రెవెనూ ్య రంగానికి రూ 5380కోట్లు, స్కిల్‌దువలప్‌మెంటుకు రూ 1167కోట్లు, సాంఘిక సంక్షే మరంగానికి 14511కోట్లు, రోడ్డు భవనగా రంగానికి రూ 9119కోట్లు,స్త్రీశిశుసంక్షేమానికి 3951 కోట్లు, యూత్ టూ రిజయంరూ 291కోట్లుడిబిటి స్కింలకు రూ 54228 కోట్లు, అన్నింటి కంటే సంక్షేమానికి రెడింతలు భరోసా కల్పించారని చెప్పారు., అందులో పెంచన్లకురూ 21434 కోట్లు, రైతుభరోసాకు రూ 4020కోట్లు,జగనన్న విద్యా దీవెనకు రూ 2842కోటుంల, జగనన్న వసతి దీవెనకు రూ 2200కోట్లు, వైయస అర్ పియం భీమాయోజనకు రూ 700కోట్లు, డాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల కోసం రూ 300కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాల కోసం రూ 500కోట్లు కాపు నేస్తకురూ 500కోట్లుజగన్న చేదోడుకు రూ 350కోట్లు, నేతన్న నేస్తకు రూ 200కోట్లు, మత్స కార భరోసాకు రూ 125కోట్లు, మత్సకారులలకుడీజల్ సబ్సిడీకి రూ 50కోట్లు, ఈబిసి నేస్తకు రూ 610కోట్లు, వైయస అరన్ కళ్యాణమస్తుకు రూ 200కోట్లు, వైయస్‌అర్ చేయూతకు రూ 5000కోట్లు, అమ్మవడికి రూ 6500 కోట్లు, బిసికార్పరేషన్‌కురూ 22715కోట్లు, ఎస్సికార్పో ్షన్‌కు 8384.93కోట్లు,ఎయష్టఇ కార్పరేషన్‌కు రూ 2428కోట్లు,ఈబిసి కార్పరేషన్‌కు రూ 6165కోట్లు, కాపుకార్పరేషన్‌కు రూ 1887కోట్లు, క్రీస్టయన్ కార్పరేసన్‌కుఏ రూ 115.03కోట్లు మైనార్టికార్పరేషన్‌కు రూ 1868,25కోట్లు కేటాయించారని చెప్పారు. ఈ బర్జెట్‌లో కూడా మా ప్రభుత్వం సంక్షేమ నవరత్నాలకు పెద్ద పీత వేసిందని ఇది పేదల బర్జెట్ అని అన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**ఆదోని, మార్చి 16, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పట్టణంలోని స్థానిక సిటీ ప్రెస్ కాంపౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెదేపా సీనియర్ నాయకులు నారాయణపురం సోముశేఖర్‌రెడ్డి, షేక్షావలి, మాజీ ఎంపిపి మురళీ తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం ఆంధ్రుల గుర్తింపు కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం 58రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసుకున్న త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆ మహోన్నత వ్యక్తి త్యాగం రగిలించిన స్ఫూర్తితోనే ఆనాడు అనేక చోట్ల ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు ఊపందుకున్నాయి. దాంతో మొదటి రాష్ట్రాల పునర్విభజన కమీషన్ ఏర్పాటుకు దారితీసిందన్నారు. ఫలితంగా ఎన్నో కొత్త భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అందుకే శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష భారతదేశ చరిత్రలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఈ కార్య క్రమంలో వడ్డెమాన్ గోపాల్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఎండి హుస్సేన్, ఇస్వి షేక్షావలి, రాముడు, హనవాలు పక్కీరప్ప, బోయ మల్లేష్ తదితరులున్నారు.

# మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబానికి ఆర్థికసాయం



**నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్త:** ఆర్మీడ్ రిజర్వు విభాగంలో విధులు నిర్వహిస్తు మృతి చెందిన అల్లాబకాష్ కుటుంబానికి ఫ్లాగ్ ఫండ్ కింద రూ.25 వేలు, విడో ఫండ్ కింద రూ.50 వేలు, కలిసి ఇతర ఆర్థికసాయం కింద రూ.1.75 లక్షలు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్‌చేతుల మీదుగా అల్లాబకాష్ సతీమణి జైనాబికి చెక్కుల రూపంలో అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మరణించిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించడం బాధకరమని అందోళన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలువచ్చని పోలీస్‌శాఖకు అన్నివిధాలుగా అండగా ఉంటానని ఎస్పీ భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన ఇతర బెనిఫిట్స్‌ను త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో డిపిఓ ఏఓ నిజాముద్దిన్, డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్‌వలి, ఆర్ఐ సుధాకర్, ఆర్ఎస్ఐ సోమశేఖర్‌లు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు - డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి



**హొళగుంద, మార్చి 16, ప్రభాతవార్త :** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి, ఎంపిడిఓ దాసునాయక్‌లు అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటరీలు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే ఆయుష్మాన్ సర్వే చేసి వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి వారికి ఈ పథకం గురించి తెలియజేయాలని సూచించారు. కేంద్రప్రభుత్వం ఈ పథకం ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తుందన్నారు. అలాగే కళ్యాణమస్తు, షాదీతోఫా, ఎస్‌సి, ఎస్‌టిల వివాహానికి రూ.1లక్ష, ఇంటర్‌క్యాస్ట్ మ్యారేజ్‌కు రూ.1లక్ష20వేలు రాష్ట్రప్రభుత్వం అందిస్తుందన్నారు. వికలాంగులకు రూ.1లక్ష50వేలు అందిస్తుందన్నారు. అలాగే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వారు లబ్దిపొందేలా చూడాలని ఆయన అన్నారు. అలాగే సచివాలయానికి పనుల కోసం వచ్చిన ప్రజలతో సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్‌ఓలు మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను విని సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ఎన్నో అభివృద్ది సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వాటిని సక్రమంగా అర్హులైన వారికి అందేలా చూసే భాద్యత వాలంటరీ, సచివాలయ సిబ్బందిదేనని అన్నారు. అనంతరం మండల పరిధిలోని చిన్నహ్యాట, ఎల్లార్తి, నెరణికి గ్రామాల్లోని సచివాలయాలను తనిఖీ చేశారు. ఎల్లార్తిలో 7మంది వాలంటరీలకు మెమోలు జారీ చేసినట్లు డిఎల్‌డిఓ తెలిపారు. అలాగే చిన్నహ్యాటలో నలుగురు వాలంటరీలకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఎంపిపి తనయుడు ఈసా, సర్పంచ్ తనయుడు పంపాపతి, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వాలంటరీలు పాల్గొన్నారు.

# నవధాన్య విత్తనాల సాగు - నేలతల్లి బాగు

**జూపాడుబంగ్లా, మార్చి 16, ప్రభాతవార్త:** నవధాన్య విత్తనాల సాగుతో నేలతల్లి సారవంతం అవుతుందని ఏపిసిఎన్ఎఫ్ అడిషనల్ డిపిఎం రవీంద్రాచారి అన్నారు. గురువారం మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో పురవీధులగుండా ఆర్.బి.కె. వరకు ర్యాలీ నిర్వహించారు. వెలుగు ఎపిఎం అంబమ్మ మాట్లాడుతు నేలతల్లికి భూసారం రావాలంటే 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు చేసి రుతు పవనాలకన్న ముందుగానే భూమిలో వేసినట్లు అయితే ఖరీఫ్‌లో వేయబోవు ప్రధాన పంటలుకు మేలు జరుగుతుందని, సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది వాన పాములు పెరుగుతు భూమిని గుల్ల పారుస్తూ నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందన్నారు. జీవన వైవిధ్యం పెరుగుతుందని, పలు పంటల వల్ల భూమికి ఆరోగ్యం పంటల ఆరోగ్యం పంటలు అధికంగా దిగుబడిని ఆశించవచ్చునన్నారు. అలాగే పిండిఎస్ వలన పశుగ్రాసానికి ఉపయోగపడుతుందని, రైతుకు ఆదాయం వచ్చేలాగా ఈ పంటలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు సభ్యులు బక్కీపర్సు , నందికొట్కూరు డివిజన్ ఇన్‌చార్జ్ రామమద్య, మండల ఇంచార్జ్ దాసు, ప్రకృతి వ్యసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కూలీల సంఖ్యను పెంచండి



**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** మండలంలోని గని, ఒందుట్ల, ఎల్.కె.తండా గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ బాలాజీనాయక్ పరిశీలించారు. ఎల్.కె.తాండా గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా అమృత్ సర్వోవర్‌లో భాగంగా లక్ష్మయ్యకుంట ప్రారంభోత్సవానికి ఏపీడీ బాలాజీనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మయ్యకుంట పనుల్లో 200 మందికి తక్కువ కాకుండా కూలీలను పెంచాలని ఆదేశించారు. 257 రూపాయలు కూలీ తక్కువ కాకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఎంపీటీసీ కాలునాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**ప్యాపిలి మార్చి16(ప్రభాతవార్త):** విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్పీడివో ఫజిల్‌రహిమాన్, ఎస్సై రాకేష్‌లు అన్నారు. పట్టణంలోని శ్రీశివసాయి పాఠశాలలో గురువారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే మహోత్తరమైన బాధ్యతలు పాఠశాల నిర్వహకులపై ఉంటాయని గుర్తు చేశారు. విద్యార్దులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదువుకుంటు ఉన్నతస్థానాలు సాధించవచ్చని సూచించారు. నాణ్యమైన విద్యను అందించడంలో శ్రీశివసాయి పాఠశాల ముందు ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈవోఆర్డీ బాలక్రిష్ణ, ఈవో శివకుమార్‌గౌడు, కరస్పాండెంట్ ఆలా సురేష్, ఆలా దేవి, ఉపాధ్యాయులు, విద్యార్ధీ, విద్యార్దీనీలు తదితరులు పాల్గొన్నారు



# పెండేకల్ ఆర్ఎస్‌లో స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్



**తుగ్గలి, మార్చి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో వై చంద్రశేఖర్‌రెడ్డి స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్ సందర్భంగా ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి, వారి సోదరులు తండ్రి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో రూ.30వేలు విలువ గల ఫుట్‌బాల్ గోల్ పోస్టులను అలాగే స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు షీల్డ్‌లను అందచేశారు. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించారు. ముందుగా స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైఖేల్, ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పాండురంగరాజుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెయింట్ జోసెఫ్ పత్తికొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏనుగుమర్రి, పెండేకల్ ఆర్ఎస్ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి విజేతగా సన్ జోసెఫ్ స్కూల్ పత్తికొండ, 2వ విజేతగా పెండేకల్లు ఆర్ఎస్, 3వ విజేతగా ఏనుగుమర్రి, 4వ విజేతగా పెండేకల్లు ఆర్ఎస్‌లు గెలుపొందాయి. గెలుపొందిన జట్లకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైఖేల్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ సుంకన్న, విద్యాకమిటీ చైర్మన్ నాగరాజులు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రామకృష్ణ, మునె నాయక్, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు చందు నాయక్, వేణు, హనుమన్న, ఆంజనేయులు పాల్గొనా ్నరు.

# పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**బేతంచెర్ల, మార్చి16, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయమని వాసవి క్లబ్, వనితా క్లబ్ ప్రతినిధులు కందగడ్డల మోహన్, సూర్య భల్లాని, ఉమాదేవి, లావణ్యలు అన్నారు. గురువారం పట్టణంలోని పాతబస్టాండ్ నందు అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పాదాచారులకు, వాహనచోదకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టిశ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడని వారు కొనియాడారు. రాష్ట్రం కోసం, దేశం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు స్ఫూర్తితో ప్రతిఒక్కరం ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎస్. గుప్తా, రమణ, విష్ణు, జనార్దన్, మధుసూదన్, లక్ష్మినారాయణ, వనితా క్లబ్ సభ్యులు సులోచన, నాగమణి, తులసి, రామసుబ్బమ్మ, సుభాషిణి, సుశీలమ్మ, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పగిడ్యాల, మార్చి 16, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల 5 వతరగతి, ఇంటర్ మిడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ ్వనిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అమె మాట్లాడుతూ అర్హులైన వారు ఎపిజిపి సెట్ (5వతరగతి ) ఇంటర్ మిడియెట్ మొదటి సంవత్సరం వెబ్సైట్లలో తమ వివరాలను 24-3-2023లోపు సమర్పించాలనీ అన్నారు. ఇతర వివరాలకు ఈ వెబ్సైట్లను సందర్శించాలన్నారు. 5వ తరగతికి ప్రవేశపరీక్ష 23-4-2023 ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇంటర్ మిడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశం పరీక్ష 23-4-2023 మధ్యాహ ్నం 2గంటల నుండి 4.30గంటల వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ కోరారు.

# శ్రీఆంజనేయస్వామి హుండి ఆదాయం రూ.5.40 లక్షలు

## -శ్రీభీమలింగేశ్వరస్వామి హుండి ఆదాయం రూ.80 వేలు



**నంద్యాల టెక్కె, మార్చి 16, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బైటిపేటలో వెలసిన శ్రీఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానం, చెరువుకట్ట సమీపంలోని వెలసిన శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవస్థానాల హుండిల లెక్కింపును గురువారం నిర్వహించినట్లు దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి టి రామాంజనేయశర్మ తెలిపారు. ఉదయం 11 గంటలకు శ్రీఆంజనేయకోదండరామస్వామి ఆలయంలో కోటపాడు దేవస్థానం గ్రూప్-1 కార్యనిర్వాహణ అధికారి జి వేణునాధరెడ్డి అధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాశ్వత హుండి లెక్కింపు ద్వారా రూ.4,79,750లు రాగా, అన్నదానం హుండి ద్వారా రూ.60,722ల ఆదాయం వచ్చినట్లు దీంతో మొత్తం రూ.5,40,472లు ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఆలాగే లెక్కింపు దా ్వరా గత ఏడాది కంటే ఈఏడాది రూ.13,188లు అదనంగా ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. సాయంత్రం 3 గంటలకు చెరువుకట్ట సమీ పంలో వెలసిన శ్రీభీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో చేపట్టిన హుండి లెక్కింపు ద్వారా రూ.80,716లు వచ్చినట్లు ఈఓ తెలిపారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమాల్లో దేవస్థానం మాజీ చైర్మన్లు చెన్నా వెంకటేశ్వర్లు, సన్నాల వెంకటరెడ్డి, ధర్మకర్తలు యర్రగుంట్ల సుబ్రమణ్యం, బయికాటి లక్ష్మీగౌరి, శ్రీలక్ష్మీదేవి, దేవస్థానం సిబ్బంది ఆంజనేయులు, వెంకన్న, అర్చకులు జివి సుబ ్రయ్య, శ్రీ తిరుమల బాలాజీ సేవా సమితి సభ్యులు, వాసవీ కన్యకా పరమేశ్వరీ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నవధాన్యాలు సాగుచేద్దాం.. భూమాతను కాపాడుకుందాం..



**పత్తికొండ, మార్చి 16, ప్రభాతవార్త :** నవధాన్యాలు సాగుచేద్దాం..భూమాతను కాపాడుకుందాం..అని దేవనబండ సర్పంచ్ ప్రవీణమ్మ అన్నారు. మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో గురువారం పిఎండిఎస్ పద్దతిలో నవధాన్యాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరైతు కూడా 10రకాల విత్తనాలతో తన పొలంలో పిఎండిఎస్ వేయాలని రైతులకు సూచించారు. రైతులు తమ పొలాల్లో పిఎండిఎస్ వేసి 365రోజులు పచ్చదనం ఉండాలని వివరించారు. ప్రతిఒక్కరి ఇంటి దగ్గర కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా వేసుకుని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించుకుని తినాలన్నారు. ఏడిఎ విజయ్ మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గురించి విత్తనాలు, నాణ్యత గురించి మరియు ఆరోగ్య స్థితిగతుల గురించి కూడా చెప్పారు. ఏఓ వెంకట్రాముడు మాట్లాడుతూ విత్తనాలను విత్తణ గుళికలు చేయడం వల్ల మొలక శాతాన్ని పెంచవచ్చున్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు హరినాథ్ రెడ్డి మరియు వడ్డే మహానందిల విజయ గాధలను అందరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం చంద్రశేఖర్, హైస్కూల్ హెడ్మాస్టర్ రమేష్ నాయక్, గాంధిరెడ్డి, అంగన్‌వాడి టీచర్ రోజా, రమణి, విహెచ్ఏ వాణి కుమారి, ఎల్1 లింగప్ప, ఎల్2 హుమాయూన్ భాష, మహాలక్ష్మి, ఎల్3లు ఆదెప్ప, సురేష్, హై స్కూల్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# మద్దతు ధరపై జొన్న పంట కొనుగోలు

**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** మండలంలోని ఆర్‌బీకే కేంద్రాలను జొన్న పంట కొనుగోలు కేంద్రాలుగా ఇవ్వడం జరిగిందని మండల వయవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి అన్నారు. గురువారంనాడు ఆయన మాట్లాడుతూ జొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని, జొన్న పంటకు మద్దతు ధర క్వింటాల్‌కి రూ.2970, లేబర్ చార్జెస్ కింద రూ.22 ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుల వద్ద ఉన్న జొన్న పంట ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెసరవాయి, కరిమద్దెల గ్రామాల్లో జొన్న పంటకు సంబంధించిన శాంపిల్స్, క్వాలిటీ చెక్ అప్ చేయుట, కొంత స్టాకును సీడబ్ల్యూసీ గోడౌన్‌కు పంపడానికి పర్యవేక్షించడానికి నంద్యాల ఏడీఏ రాజశేఖర్ గురువారంనాడు ఆయా గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

**కల్లూరు, మార్చి 16, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితిలో కర్నూలు జిల్లాకు చెందిన పలువురు చేరారు. కర్నూలు నగరానికి చెందిన సీనియర్ పాత్రికేయుదు గొల్ల మల్లిఖార్జున యాదవ్ ఆధ్వర్యంలో 30 మంది బిఆర్ఎస్ తీర్థం పుచ ్చకున్నారు. తెలంగాణ రోడ్లు, భవనాల మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బైసాని శ్రీనివాసయాదవ్ అధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్బంగా భారసా జిల్లా నాయకులు మల్లిఖార్జునయాదవ్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలపై పోరాడేందుకు కేసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పనిచేస్తుందని, కేసిఆర్ తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పాలనకు అకర్శితులమై పార్టీలో చేరామన్నారు. కేసిఆర్ నాయకత్వంలో జిల్లాలోని పార్టీని విస్తరించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు బేబి రాధమ ్మ, రాయలసీమ సాధన సమితి కో-కన్వీనర్ కళావతమ్మ, చిన్న గౌతమ్ కుమార్ యాదవ్, చంద్రశేఖర్, రాజేశ్వరనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేనాటి గడ్డం ఖ్యాతిని నలుదిశలా చాటి చెప్పివిజయదుర్గ

**కోవెలకుంట్ల, మార్చి 16, ప్రభాతవార్త :** మన రేనాటి గడ్ ్డం పౌరుషానికి ప్రతిరూపమైన ప్రదమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడల నరసింహారెడ్డి చరిత్రను గేయం రూపంలో అందించి మన రేనాటి గడ్డ అయిన కోవెలకుంట్లను నలుదిశల వ్యాపింప చేసిన విజయదుర్గ అభినందనీయురాలని అవోపా సంఘంఅద్యక్షులు కాల్వ నాగేశ్వరరావు దంపతులు అన్నారు. గురువారము స్థానిక అమ్మవారి శాల వద్ద విజయదుర్గను అవోపా అర్యవేశ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ మన విప్లవీరుడు నరసింహారెడ్డిచరిత్రను గేయం రూపములో వినిపించి మన ప్రదాని నరేంద్రమోడీ మెచ్చుకునే విదముగా చేసి ఘనత ఈమెకు దక్కిందన్నారు. ఓ సాదారణ గృహిణిగా ఉన్న ఉన్న తాటాచెరల విజయదుర్గ గత నెల 5వ తేదిన డిల్లీలోని నెహ్రూరు పార్కు లో ఏర్పాట్లు చేసిన యూనిట్ ఇన్‌క్రియేటివిటికార్యక్రమంలో పురస్కారాన్ని అందుకున్నారని చెప్పారు. కేంద్రప్రభుత్వంనిర్వహించిన అజాదికాఅమృత్ మహోత్సవ కార్యక్రమంలో ఈమె రచించినపాటజాతీయ స్థాయిలో ప్రదమ బహుమతిసాదించిందని చెప్పారు. ఈ సందర్భముగా 26-2-2023అదివారము ప్రదాని నరేంద్రమోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో విజయదుర్గ ను ప్రశంసించారని చెప్పారు. అందుకే అమరజీవి పొటి శ్రీరాములు 122జయంతికి పురస్కరించుకని ఈ సన్మానము చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో టౌన్ బ్యాం ఉ అద్యక్షులు సముద్రాల శ్రీనివాసులు, ఇస్కాల లక్ష్మిప్రసాదు, పట్నము మరళీకృష్ణభూమా కన్నయ్య, సత్యం, కర్నాటి వందన తదితరులుపాల్గొన్నారు.

# మూల పెద్దమ్మ తల్లి జాతర వాల్ పోస్టర్లు విడుదల

**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేములలో భక్తుల పాలిట కొంగుబంగారమై విరజిల్లుతున్న శ్రీ మూలపెద్దమ్మ తల్లి జాతర వాల్‌పోస్టర్‌ను గురువారంనాడు జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో విడుదల చేశారు. ఉగాది పండగ మరుసటి రోజు ప్రతియేటా నిర్వహించే మూల పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చిన్నన్న తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖ ర్‌రెడ్డి, ఆలయ ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న, నాగేశ్వర్‌రెడ్డి, బొల్లవరం చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, కేశాలు, మాచెర్ల, బొరుగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్లాసు రూమ్ ద్వారా విద్యాబోధన

**గడివేముల, మార్చి16, ప్రభాతవార్త ;** స్థా ఇక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా విద్యార్థులు విద్యాబోధన చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ తెలిపారు. జేఎస్‌డబ్ల్యు సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు డిజిటల్ బోర్డులను అందజేశారని, డిజిటల్ బోర్డు ద్వారా విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి, విజ్ఞానం పెరుగుతుందని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో డిజిల్‌క్లాస్ ద్వారా అందించే విద్య ప్రముఖ పాత్ర వహిస్తుందని, పాఠ్యాంశాలను బొమ్మల ద్వారా చూడడం వల్ల విద్యార్థుల మనసులో ఆ పాఠ్యాంశం చెరగని ముద్ర వేస్తుందని చెప్పారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

**కర్నూలు న్యూసిటి, మార్చి 16, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పొట్టి శ్రీరాములు 122వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరు సుభాస్ చంద్రబోష్, సంస్థ ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్, డిసిఎంఎస్ అధ్యక్షులు సిహెచ్ మద్దయ్య, వైసీపీ బిసిసెల్ స్టేట్ సెక్రెటరీ దేవపూజ ధనుంజయ ఆచారి, డిప్యూటీ లైబ్రేరియన్ వి పెద్దక ్క గ్రంథాలయ అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈసందర ్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధ్యక్షులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించారని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు ప్రజానీకాన్ని మద్రాసు వారు చిన్నచూపు చూడటం వల్ల మన తెలుగు మాట్లాడే ఆం ధ్రులందరు సపరేట్ రాష్ట్రం కవాలనే ఉద్దేశ్యంతో పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష నిర ్వహించి ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారు చేసిన త్యాగఫలితం ఆంధ్ర, తెలంగాణ తెలుగు మాట్లాడే ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు ప్రకటించారన్నారు. గ్రంథాలయ అధికారులు వజ్రాల గోవిందరెడ్డి, నసీమా. బి చంద్రమ్మ, ఈశ్వరమ్మ, శ్రీనివాసులు, నాగభాస్కర్, సిబ్బంది విద్యార్ ్థులు పాఠకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడు నిజాయితీకి నిలువుటద్దం

**నందా ్యల, మార్చి 16, ప్రభాతవార్త:** ఈరోజుల్లో రోడ్డుపై ఏదైనా పొగొట్టుకుంటే తిరిగి దొరుకుతుందన్న ఆశ ఏవరికి ఉండదు. కానీ రైలు ప్రయాణంలో ఖరీదైన సెల్‌ను చార్జింగ్‌పెట్టి మరిచిపోయిన ఓ వ్యక్తికి దివా ్యంగుడు తిరిగి అందించడం జరిగిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు ధర్మవరం నుంచి మచిలిపట్నం వెళ్లె రైలు ప్రయాణంలో మాలమహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునయ్య తన సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి మరిచిపోయి విజయవాడ రైల్వేస్టేషన్‌లో దిగిపోయారు. ఆ రైలులో ఆయన వెంట బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ ఉన్నారు. పొగొట్టుకున్న సెల్‌ఫోన్ విషయాన్ని రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్, జిఆర్పీఎఫ్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అందులో ప్రయాణిస్తున్న విజయవాడ వాసి దివ్యాంగుడైన బాలాజీకి సెల్‌ఫోన్ పొగొట్టుకున్న బాధితులు ఫోన్ చేయడంతో వెంటనే స్పందించి ఫోన్ నాకు దొరికిందని తిరుగు ప్రయాణంలో అందిస్తానని తెలిపారు. విజయవాడ స్టేషన్ బయట తన నిజాయితీని నిరూపించుకొని ఫోన్ బాధితులకు అప్పగించారు. అతని నిజాయితీని మెచ్చుకొని అతినికి బహుమానం ఇచ్చారు.

# ప్రమాద హెచ్చరిక బోర్డులను ఉంచి, ప్రమాదాలు అరికట్టండి

**తుగ్గలి, మార్చి 16, ప్రభాతవార్త :** రోడ్డుపై ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పలువురు వాహనదారులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు. మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామ సమీపంలోని లింగాల వంక దగ్గర గుత్తి-ఆదోనికి వెళ్లె ప్రధాన రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశంలో కాంట్రాక్టర్లు, అధికారులు ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో రోడ్డు బ్రిడ్జి నిర్మాణం జరుగు ప్రదేశంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని ఆయా గ్రామాల ప్రయాణికులు వాపోతున్నారు. ఈ మార్గం గుండా నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు, వాహనాల రాకపోకలు కొనసాగిస్తుంటారు. దీంతో రోడ్డు నిర్మాణ పనులు జరుగు ప్రదేశంలో ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నాయని, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న మార్గాలలో అధికారులు ప్రమాదాల నివారణకై ప్రమాద హెచ్చరిక బోర్డులను అధికారులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టి తమ ప్రాణాలను కాపాడాలని అధికారులను ప్రయాణికులు, వాహన దారులు కోరుతున్నారు.

# తెలుగువారికి రాష్ట్రం కోరి అహుతి పొట్టిశ్రీరాములు : జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ పేర్కొన్నారు. గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహాపురుషుడు ఆంధ్రులకు భాష ప్రముక్త, రాష్ట్రాల ఏర్పాటుకు కారణబుతుడయ్యారని తెలిపారు. మహాత్మగాంధీ బోధించిన సత్యం, అహింస, హారిజనోద్ధరణ అనే అశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహానీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. 1901 మార్చి 16 గురువయ్య మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. 1930లో ఉప్పు సత్యహాగ్రహంలో పాల్గొని జైలుశిక్షణు అనుభవించిన తరువాత 1941-42 సంవత్సరాల్లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారని గుర్తుచేశారు. 1985లో ప్రచురింపబడిన ఆంధ్ర ఉద్యమ కమిటీ అధ్యాయనంలో పొట్టిశ్రీరాములు, మహాత్మగాంధీల మధ్య అనుబంధం ఏర్పడింది. సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చారిత్రత్మాకమైందని తెలిపారు. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తిభవించిన స్వరూపమే శ్రీరాములని తెలిపారు. కర్తవ్యదీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తు అశ్రమంలో అందరి మన్ననలు పొందారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 1952 అక్టోబరు 19న మద్రాస్‌లో బలుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారు. ప్రభుత్వం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అడుగులు వేయగా ముఖ్యపాత్ర పోషించారు. రాష్ట్రసాధన డిసెంబరు 19న రాష్ట్రం ఏర్పాటు చేస్తు ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రు ప్రకటన చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో రిజర్వు డిఎస్పీ సుంకరయ్య, రిజర్వు ఇన్‌స్పెక్టరు సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తర్తూరు జాతర ఏర్పాట్లలపై సమీక్షా సమావేశం

**జూపాడుబంగ్లా, మార్చి 16 ప్రభాతవార్త :** రాయల సీమలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో నెలకొనే సమస్యలపై ఈ నెల 18 వతేదిన శ్రీ స్వామి వారి దేవాలయంలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈఓపిఆర్‌డి మణిమంజరి గురువారం విలేకర్లకు తెలిపారు. జాతరలో ప్రధానంగా శాంతి భద్రతల పరిరక్షణ, రవాణ, తాగునీరు, విద్యుత్, అంటువ్యాదులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున మండల స్థాయి అన్ని శాఖల అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

**ఈ నెల 18న తర్తూరు టోల్‌గేట్ వేలం పాట:** జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామ పంచాయతీలో ఆవణలో ఈ నెల 18వ తేదిన టోల్‌గేటుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈఓపిఆర్‌డి మణిమంజరి గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ వేలంపాటల్లో పాల్గోనే పాటదారుడు రూ.15000లు ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. వేలం పాట దక్కించుకున్న పాటదారుడు వేలం పాట ముగిసిన వెంటనే మొత్తంసొమ్ము చెల్లించాలన్నారు.

## తల్లి, తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రభాతవార్త :** మాతృదేవోభవ అన్న సూక్తిని అనుసరిస్తూ జన్మనిచ్చిన తల్లి, తండ్రి పేరున సేవభావంతో తమ వంతు అంకిత బావంతో సేవనిరతిని చాటుకోవడం తమకు పూర్వపుణ్యశుక్రుతంగా బావించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే కీర్తిశేషులైన ముదిగొండ లింగాంబ మరియు విశ్వనాథ ఆరాధ్యుల జ్ఞాపకార్థం వారి తనయుడు శ్రీశైలం దేవస్థానంలో సహయ కార్యనిర్వహణాదికారిగా విధులను నిర్వర్తిస్తున్న ముదిగొండ ఫణిధర ప్రసాద్ గురువారంనాడు శ్రీశైలంలోని పాతళగంగ మార్గంలోభక్తులకు వేసవి తాపాన్ని తీరేందుకు మంచినీరు, మజ్జిగను ఉచితంగా అందించేందుకు స్వతంగా చలివేంద్రాని ఏర్పాటు చేసారు. ఈ చలివేంద్రంను శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఈ ఎండకాలంలో భక్తులకు చలివేంద్రను ఏర్పాటు చేసి దాహర్తిని తీరేందుకు ఇటువంటి మంచి అలోచన చేయడం సంతోషకరం అన్నారు. అదే విధంగా సహయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్ ప్రసాద్ మాట్లడుతూ తమ తల్లి, తండ్రి పేరున తమ వంతు సేవచేసేందకు సంకల్పం కలిగిందని తదుపరి అచరిండం జరుగుతుందని పేర్కన్నారు. ప్రారంబోత్సవ కార్యక్రమంనకు ఈఓ లవన్న చేతుల మీదుగా ప్రారంబించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రామకృష్ణ, డిఈఈ నరసింహారెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు డా. అనిల్‌కుమార్, సహయ ఇంజనీర్లు రంగప్రసాద్, రాజేశ్వరరావు, ఉధ్యానవన అధికారి లోకేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఒకరు డీబార్ - 1010 మంది విద్యార్థులు గైర్హాజరు

**నందా్యల విద్య, మార్చి 16, ప్రభాతవార్త:** కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు గురువారం జరిగాయి. ఇందులో 1010 మంది విద్యార్థులు గైర్హాజరు కాగ ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థి మాల్‌ప్రాక్టిస్‌పై డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. జిల్లాలో జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 32,628 పరీక్షకు దరఖాస్తు చేసుకోగా అందులో 31,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆర్ఐఓ 6 సెంటర్లు, డివిఇఓ 12, హెచ్‌పిసి 6, డిఇసి 6, ఫ్లయింగ్‌స్క్వాడ్ 31, సిట్టింగ్‌స్క్వాడ్ 12, కస్టోడియన్ స్క్వాడ్ 29 సెంటర్లను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. డివిఇఓ సునీతతో పాటు పలువురు ఆధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి...ప్రాణదాతలుగా మారండి - సీఐ సుబ్బరాయుడు



**బనగానపల్లెరూరల్, మార్చి16, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని బనగానపల్లె పట్టణ సీఐ సుబ్బరాయుడు మరియు ప్రముఖ న్యాయవాది అబ్దుల్ ఖైర్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన వారికి సంబంధించిన గ్రూప్ రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటు చేసుకుంటుండడం మనకు తెలిసిందే. అందువలన స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అమోఘమని వారు కొనియాడారు. అదే విధంగా యువకులు సమాజంలో చెడు అలవాట్లకు దూరమై ఇటువంటి మంచి కార్యక్రమాలకు చేయూత, ప్రోత్సాహాన్ని ఇవ్వాలని వారు సూచించారు. యువత ఇటువంటి కార్యక్రమాల్లో ముందుండి ఇతరులను ప్రోత్సహించాలని వారు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రతిఒక్కరు సహకరించాలని ఒకరిని చూడడం వల్ల మరొకరికి ఇటువంటి కార్యక్రమాల పై ఆసక్తి వస్తుందని వారు తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే రక్తదానం చేసినవారికి ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, మౌలా మాబాషా, ముజీబ్, సాయిరాం, రఫి, చరణ్, దాదాపీర్, ఇద్రూస్‌బాషా, రామకృష్ణ, మస్తాన్‌వలి, సందీప్, జిఃసుకేష్ కుమార్, మహమ్మద్, అత్తార్ ఆరిఫ్, జావీద్, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాపంగా మారిన ఒక నిమిషం నిబంధన

**రెండు నిమిషాల ఆలస్యానికి వెనక్కి వెళ్ళిన విద్యార్థులు**



**ప్యాపిలి మార్చి16(ప్రభాతవార్త):** ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇంటర్ పరీక్షలలో విధించిన ఒక నిమిషం నిబంధన విద్యార్ధుల పాలిట శాపంగా మారింది. ఉదయం తోమ్మిదిగంటలకు ఒక నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షల కేంద్రాలలో అనుమతించడం లేదు. ప్యాపిలి పట్టణంలోని జూనియర్ కాలేజిలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని పెద్దపూజర్ల గ్రామానికి చెందిన మనోజ్, రామక్రిష్ణ అనే విద్యార్దులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయడానికి పరీక్ష కేంద్రానికి రెండు నిమిషాలు ఆలస్యంగా చేరుకున్నారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్దులను గేటు బయట నుండి వెనక్కి పంపించారు. ఈ సందర్బంగా విద్యార్దులు మాట్లాడుతూ గ్రామం నుండి వచ్చేసరికి రెండు నిమిషాలు ఆలస్యమైందని, ఒక్క నిమిషం నిబందనల వల్ల విద్యార్దులు విద్యా సంవత్సరానికి పరీక్షలు రాయలేక మనస్దాపానికి గురవుతున్నారని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలలో అనుమతించవద్దని నిబంధనను అమలు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్ధులు కూడ పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా చేరుకునే విధంగా ప్రణాళికను రూపోందించుకోవాలని కోరారు.

## అదమరిస్తే మురికి కాల్వలోకే.....



సిమెంటు దిమ్మెపై గొయ్యి ఏర్పడిన దృశ్యం

**నందా్యల టెక్కె, మార్చి 16, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్ళె రహదారి ప్రాంతంలో సిమెంటు దిమ్మెపై ఏర్పడిన గుంత వల్ల వాహనదారులు అదమరిస్తే మురికికాల్వలోకి పడే అవకాశం ఉంది. గత మూడు రోజులుగా ఈ గుంత ఏర్పడినప్పటికి ఎలాంటి ప్రమాద సూచికలు సదరు కాంట్రాక్టరు ఏర్పాటు చేయకపోవడం విశేషం. వివరాల్లోకి వెళ్లితే సాయిబాబానగర్ ప్రాంతంలోని నౌమాన్ నగర్ ప్రాంతంలోని ప్రధాన రహదారిపై మురికినీరు నిల్వ ఉండకుండా ప్రధాన కాల్వలో కలిసే విధంగా కల్వర్టును నిర్మిస్తున్నారు. దీనికోసం ప్రధాన రహదారిపైరాకపోకలు నిలిపివేసి పక్కనే ఉన్న మట్టిరోడ్డు నుంచి ప్రధాన రహదారికి కలిసే ందుకు వెళ్లె రహదారిలో సిమెంటు దిమెమ్మపై గొయ్యి ఏర్పడింది. ఈరహదారిపై భారీ వాహనాలు ప్రయాణించడంతో సిమెంటు దిమ్మెపై గొయ్యి ఏర్పడింది. ఈగొయ్యి ఏర్పడి మూడు రోజులు కావస్తున్నా కాంట్రాక్టరు కేవలం ఒక ఎర్రటి పైపును మాత్రమే ఉంచి ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయలేదు. ఈరహదారిపై ప్రతిరోజు ఎనోన్నవాహనాలు ప్రయాణిస్తుంటాయి. పగటి వేళలో మాత్రమే కనిపించే ఈ గొయ్యి రాత్రి సమయాల్లో ఏమాత్రం అదమరిస్తే వాహనదారులు మురికికాల్వలోపడి ప్రమాదాల బారీనపడే అవకాశం ఉంది. ఇపప్పటికైనా సంబంధిత కాంట్రాక్టరు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## భారీ మెజార్టీతో వైకాపా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదన్ విజయం



**బనగానపల్లె, మార్చి16, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ ఏ.మధుసూదన్ తన సమీప ప్రత్యర్థుల కంటే అత్యధిక ఓట్ల మెజార్టీతో భారీ విజయాన్ని సాధించడం పట్ల ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 13న పోలింగ్ జరిగిన విషయం పాఠకులకు విదితమే. ఈ ఎన్నికల్లో వైకాపా మద్దతుదారుగా డాక్టర్ ఏ.మధుసూదన్ పోటీ చేయగా స్వతంత్ర అభ్యర్థులు మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఎన్నికల్లో మొత్తం 1178ఓట్లకుగాను 1136ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికలకు సంబంధించి గురువారం కర్నూలులో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మధుసూదన్ 988ఓట్ల ఆధిక్యతతో గెలుపొంది ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి గెలుపు పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ గెలుపుతో విస్తృతంగా ఉమ్మడి జిల్లాల్లోని అన్ని అసెంబ్లీలో ప్రచారం చేసిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం జిల్లాలోని వైసీపీ ఎమ్మెల్యేల విజయమన్నారు. రాష్ట్రంలో మొత్తం మూడు చోట్ల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ జరగ్గా మూడు చోట్ల వైకాపా అభ్యర్థులు విజయం సాధించారన్నారు. అయితే కర్నూలు జిల్లాకు సంబంధించి డాక్టర్ మధుసూదన్ అందరికంటే ఎక్కువ 988ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారన్నారు. ఈ విజయంలో కర్నూలు జిల్లా ఎమ్మెల్యేల కృషి, స్థానిక సంస్థల ఎంపిటిసి, జెడ్పీటీసీల కృషే కారణమన్నారు. ముఖ్యంగా బనగానపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాణ్యం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్సీ గెలుపునకు తమ వంతు సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్సీగా గెలుపొందడం వెనుక వైసీపీ నాయకుల, కార్యకర్తల, అభిమానుల కృషి ఎంతైనా ఉందని వారందరికి ఈ సందర్భంగా తాను కృతజ్ఞుడై ఉంటానన్నారు.

## గాజులదిన్నె వలస కూలీ మృతి



**గోనెగండ్ల మార్చి 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామానికి చెందిన వలస కూలీ బోయ పరమేష్ (40) కర్నూలులో మిద్దె పని చేస్తు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు గాజులదిన్నె గ్రామానికి చెందిన బోయ పరమేష్ వలస కూలీగా జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుతూళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. గత 15 రోజుల క్రితం పరమేష్ బతుకు తెరువు కోసం కర్నూలుకు వలస వెళ్లాడు. అక్కడ సిమెంట్ పని చేస్తు జీవనం సాగించేవాడు. అయితే గురువారం ఉదయం కూడా ఐదస్థుల మేడ మీదకు సిమెంట్ బస్తా తీసుకువెలుతూ ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. దీంతో తల పగిలి చేతులు విరిగి పోవడంతో పరమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి పెద్ద ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆకుటుంబం వాధిన పడిందని గ్రామస్థులు వాపోతున్నారు.

## మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం



**నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్త:** నంద్యాల సబ్ డివిజన్‌లో అక్రమంగా మద్యం రవాణా చేస్తు పట్టుబడిన 30 వాహనాలను జిల్లా రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షనలో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ సమీపంలో ఉన్న మైదానంలో వేలం పాటలు నిర్వహించారు. ఈపాటల్లో బైకులు, ఆటోలు, కార్లు వేలం వేశారు. జీఎస్టీతో కలిపి రూ.6,16,250లు రావడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ నరసింహులు, సిఐ రవీంద్ర, ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిలు, ఎక్సైజ్ సిఐ లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గూళ్యం గాదిలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హాలహర్వి, మార్చి 16, ప్రభాతవార్త :** మండలంలోని గూళ్యం గ్రామంలో గురువారం శ్రీ గాదిలింగేశ్వర స్వామి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మంగళారతులు, నందికోలు, పల్లకి ఊరేగింపు తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గూళ్యం శ్రీ గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు నెలసరి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు బజారప్ప, పూజారి మల్లన్న, లింగమల్లప్ప తెలిపారు. పూజా కార్యక్రమాలకు కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోక మైలరప్ప, కుమార్, నిలాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన కనడ భక్తులు

**ఆత్మకూరు, మార్చి16, ప్రభాతవార్త :** శ్రీశైల మహక్షేత్రంలో జరిగే ఉగాది మహోత్సవాలను పురస్కరించుకొని కర్ణాటక, మహరాష్ట్ర భక్తులు కాలినడకన తండోప తండాలుగా వేలాది సంఖ్యలో తరలి వస్తున్నారు. సిరిగిరి మల్లయ్య చేరుకో మల్లయ్య అంటు కాలినడకన నల్లమల్లలో కాలినడక కొనసాగిస్తున్నారు. శ్రీశైలం మల్లన్న ను అల్లుడిగాను, బ్రమరాంబదేవి మాతను ఆడపడుచుగా భావించి ప్రతి ఏడాది ఉగాది పర్వదినానికి కావడిలతోఅమ్మవారికి సారెను సమర్పించి భక్తిశ్రద్దలతో మొక్కులు తీర్చుకోవడం ఆనవాహితిగా వస్తుంది. కర్నూలు-గుంటూరు ప్రదాన రహదారి శివనామస్మరణం తో మారుమోగుతుంది. మాన్వీ, రాయచూరు,, మహరాష్ట్ర లోని షోలాపూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు శ్రీగిరి చెంతకు కాలినడకన శ్రీశైలం చేరుకుంట్టున్నారు.



# పాస్ పర్సంటేజి కోసం మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**- గత ఏడాది ప్రశ్నాపత్రాన్ని పోటోతీసి వాట్సాప్‌లో వైరల్**

**- 24 మంది ఉపాధ్యాయులు సస్పెన్షన్ -జిల్లా కలెక్టరు**



నంద్యాల విద్య, మార్చి 16, ప్రభాతవార్త: పదవ తరగతి పబ్లిక్‌పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లు కీలక పాత్ర పోషించి పరీక్షల నిర్వహణలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. గురువారం పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అధికారులకు శిక్షణా కార్యక్రమాలు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ అధ్యక్షతన, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య అధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టరు మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల్లో పేపర్ లికేజ్, మాల్‌ప్రాక్టిస్ తదితర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులపై తీవ్ర కఠిన చర్యలు తప్పవన్నారు. నూతనంగా ఏర్పాటైన జిల్లాలో గత ఏడాది ప్రశ్నపత్రాన్ని పోటోతీసి వాట్సాప్‌ల్లో పోస్టు అయి వైరల్ కావడంతో సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను 24 మందిని సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడ నమోదుచేయడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చీఫ్‌సూపరింటెండ్, డిపార్టుమెంటు అధికారులు, ఎంఇఓలు, ఇన్విజిలేటర్లు చిత్తశుద్ధితో అప్రమత్తంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 125 పరీక్ష కేంద్రాల్లో 25,411 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. 6 సమసాత్మక పరీక్ష కేంద్రాలుగా గుర్తించామని వాటి వద్ద అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని కలెక్టరు అదేశించారు. ప్రహారిగోడ లేని పాఠశాలల్లో బార్‌కేడింగ్ ఏర్పాటు చేసి అనధికార వ్యక్తులను ఏవరిని పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించకూడదని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తోపాటు జిరాక్స్ సెంటర్‌లు, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలన్నారు. ప్రతిపరీక్ష కేంద్రంలో తాగునీరు విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ వైద్యసౌకర్యాలు కల్పించాలని అదేశించారు. సమావేశంలో డిప్యూటి డిఇఓలు మహాబూబ్‌బేగ్, క్రిష్టఫర్ జిల్లాలోని ఎంఇఓలు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు

## మాస్టర్ ఆఫ్ పిలాసఫీ పట్టాప్రదానం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి16, ప్రభాతవార్త :** శ్రీశైలం పోట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందు చరిత్ర, సంస్కృతి పురావస్తు శాస్త్ర కోర్సులో శ్రీశైలం నివవాసి అయిన యం.శంకరనారయణ శ్రీశైలం మండలంలో చెంచుల సామాజిక-ఆర్థిక పరిస్థితుల పరిశీలన అను అంశంపై పరిశోధన చేసి సిద్దాంత వ్యాసంను సమర్పించినందుకు గాను విశ్వవిద్యాలం మాస్టర్ ఆఫ్ పిలాసిఫీ పట్టాప్రదానం చేయడం జరిగిందని చరిత్ర-సంస్కృతి పురావస్తు శాస్త్రం పీఠాధిపతి డా.యం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పరిశోదనకు పర్యవేక్షకులుగా పూర్వపు పీఠాదిపతి అచార్య పి.చెన్నారెడ్డి వ్యవహరించినట్లు పేర్కన్నారు. ఈ సందర్బాన్ని పురస్కరించుకోని పీఠంలో ఏర్పటు చేసిన కార్యక్రమంలో యం.శంకరనారాయణకు పట్టాను ప్రదానం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బోదనా సిబ్బంది డా.ఇ.శోభన్‌బాబు, డా.విశ్వనాథశాస్త్రి, బోదనేతర సిబ్బంది పాల్గోన్నారు.

## లోన్ డబ్బులు స్వాహా

**- సిసిపై చర్యలు తీసుకోవాలని గ్రూపు సభ్యులు**

**ఆదోని రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** స్వయం సహాయక పొదుపు గ్రూపు సభ్యులు శ్రీనిధి పథకం కింద బ్యాంకు ద్వారా పెద్దతుంబళం గ్రామానికి చెందిన అలీమౌలా రూ.24వేలు, సిద్ధప్ప రూ.25వేలు, శిల్ప రూ.25వేలు, మదర్‌తెరిసా రూ.24వేలు గ్రూపులకు చెందిన సభ్యులు బ్యాంకు డబ్బులను తీసుకోవడం జరిగిందని తీసుకున్న మొత్తాన్ని నెలల వారిగా బ్యాంకులో చెల్లిస్తున్నామని చెల్లించిన మొత్తాన్ని గ్రామ ఐక్య సంఘం గ్రూపులో లెక్కలు తీసేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో సిసి రామన్న బుక్ కీపర్ లెక్కలు సరిగా చూపించడం లేదని గ్రూపు సభ్యులు పద్మ తదితరులు తెలిపారు. ఇదే విషయమై గ్రూపు సభ్యులు తాము డబ్బులు చెల్లించినట్లు రిసిప్ట్ ఉన్న శ్రీనిధి ఖాతాలో మాత్రం లెక్కలో జమ కాలేదని సిసి తెలుపుతున్నారని గ్రూపు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సిసిలపై మరియు బుక్ కీపర్‌పై కూడా చర్యలు తీసుకుని మా డబ్బులు మాకు మా ఖాతాలో జమయ్యే విధంగా చూడాలని గురువారం విలేకర్లకు తెలియజేశారు.

## పొట్టి శ్రీరాములుకు తగిన గుర్తింపు ఇవ్వాలి



**కర్నూలు న్యూసిటి, మార్చి 16, ప్రభాతవార్త:** తెలుగు ప్రజలందరు ఒకేతాటిపై ఉండటానికి పొట్టి శ్రీరాములు ఎంతో కృషిచేశారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండ్‌లో వాసవీ ఏజెన్సీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని టీజి భరత్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన చేసిన త్యాగానికి నేడు తగిన గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ఇక వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చాలని చెప్పారు. కార్యక్రమంలో వాసవీ ఏజెన్సీస్ అధినేత శేషఫణి, జగదీష్ గుప్త, రత్నప్రసాద్, యగంధర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్య విత్తనాల సాగు-నేలతల్లి బాగు

**కొత్తపల్లి, మార్చి 16, ప్రభాతవార్త:** నవధాన్య విత్తనాల సాగుతో నేలతల్లి సారవంతం అవుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి నరేంద్రరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలెం చెరువు గ్రామంలో నవధాన్యాల విత్తనాల సాగులో బాగంగా రాజు నాయక్ అనే రైతు పొలంలో 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు చేసి పొలంలో వేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు 30 రకాల విత్తనాలు వేయడం వలన నేల సారవంతం అవుతందని, భూమికి కావలసిన పోషకాలు అందుతాయి అని ఈ ఎండ కాలంలో ఎండ నేరుగా భూమిని తగలటం వల్ల భూమిలో సూక్ష్మజీవులు చనిపోకుండ చూస్తుందని, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెంచుతుందని, జీవ వైవిద్యం పెంచుతుందన్నారు. ఇప్పుడు నవధాన్యాలు వేయడం వల్ల నేలలో పోషకాలు పెరిగి ఖరీఫ్‌లో వేసే పంటలు మంచి దిగుబడి వస్తుందని, పంటలకు కావలసిన పోషకాలు అన్ని అందిస్తాయని, అలాగే ప్రతి సిబ్బంది కూడ కనీసం 5 మంది రైతులతో విత్తన గుళికలు చేసి ఏపించాలని తెలిపారు. అడిషనల్ ప్రాజెక్టు అధికారి సలాం, విస్తరణాధికారి వెంకటనారాయణ, అగ్రికల్చరర్ అసిస్టెంట్ జహిద్‌బాష, సర్పంచ్ నరేంద్రగౌడు, మాస్టర్ ట్రైనర్ సయ్యద్‌బాష, సిబ్బంది పాల్గొన్నారు.

## సలహాలు పాటిస్తే మంచి దిగుబడులు

**హాలహర్వి, మార్చి 16, ప్రభాతవార్త :** పంటల సాగులో రైతులు సలహాలు, సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఏఓ శివశంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బిలేహాల్ గ్రామంలో వేరుశనగ, పత్తి, కంది తదితర పంటల సాగుపై వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ, పత్తి, కంది పంటల సాగుకు ముందు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. రసాయనిక మందులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. అంతేకాకుండ రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ క్రాప్ నమోదు కార్యక్రమం మండలంలో అన్ని గ్రామాల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రైతులు ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేయడం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడమే కాకుండ అధిక దిగుబడులు సాధిస్తామని తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం రాయితీ కింద విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేంద్రకుమార్, ఏఈఓ అనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి

**వెల్దుర్తి, మార్చి16, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు అన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధనకై ఆమరణనిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహానుభావుడు పొట్టిశ్రీరాములు అన్నారు. 1930లో ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడన్నారు. 1946లో నెల్లూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనులను ఆలయంలో ప్రవేశంకోసం నిరాహారదీక్ష చేసి సాధించాడన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష, మాజీ సర్పంచ్ యల్లయ్య, వాసు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.